సాక్షి బాపట్ల

బుధవారం। 26। ఏప్రిల్। 2023



రెండు కరోనా కేసులు

గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం రెండు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో మంగళవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3,500, గరిష్ట ధర రూ.5,600, మోడల్ ధర రూ.4,600 వరకు పలికింది.

ఆదిశంకరాచార్యులకు అభిషేకాలు



వెల్లటూరు(భట్టిప్రోలు): ఆదిశంకరాచార్యుల వారి జయంతి పురస్కరించుకుని వెల్లటూరులోని శంకర మఠంలో ఆదిశంకరాచార్యుల వారికి మంగళవారం అభిషేకాలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

29న సీనియర్ అథ్లెటిక్ ఎంపికలు

పాత గుంటూరు: అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన బీఆర్ స్టేడియంలో గుంటూరు జిల్లాలోని పురుషులు, మహిళలకు సీనియర్ అథ్లెటిక్ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రంతోపాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డును తీసుకుని ఈనెల 29వ తేదీ ఉదయం 8 గంటలకు బీఆర్ స్టేడియంలోని జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు 9666635296 నెంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

యార్డుకు 1,22,359 బస్తాల మిర్చి



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు మంగళవారం 1,22,359 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,18,515 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,500 నుంచి రూ.23,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.25,000 వరకు పలికింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.13,500 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 85,389 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 523.00 అడుగుల వద్ద ఉంది. ఇది 154.8020 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కుడికాలువకు నీటిని నిలుపుదల చేశారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 1,800 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 1,800 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 804.40 అడుగుల వద్ద ఉంది. ఇది 31.2203 టీఎంసీలకు సమానం.

ముగిసిన తిరునక్షత్ర ఉత్సవాలు



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై నిర్వహిస్తున్న తిరునక్షత్ర ఉత్సవాలు మంగళవారంతో ముగిసినట్లు జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు తెలియజేశారు. ఈనెల 21వ తేదీనుంచి త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి మంగళ శాసనాలతో రామానుజుల వారికి నిర్వహిస్తున్న తిరునక్షత్ర ఉత్సవాలలో భాగంగా నవకలశ స్నపనమ్, అలంకరణ, తామర పుష్పాలతో సహస్ర నామార్చన, తిరునక్షత్ర తనియన్, సేవాకాలం కార్యక్రమాలు వైభవంగా జరిగాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుజుల వారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు తెలిపారు. విజయకీలాద్రి అర్చకులు, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వేద విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోండి

డీఏఓ నున్న వెంకటేశ్వర్లు

కొరిటిపాడు(గుంటూరు): రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సాయమందించేందుకు ప్రవేశపెట్టిన వైఎస్సార్ రైతు భరోసా, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ పథకాలకు అర్హులైన రైతులు ఈ నెలాఖరులోపు రైతు భరోసా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. ఇప్పటికే రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాలను వినియోగించుకుంటున్న రైతులు తప్పనిసరిగా ఈ–కేవైసీ చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడానికి 40 శాతం సబ్సిడీతో డ్రోన్ స్ప్రేయర్లను మంజూరు చేస్తోందని, కావలసిన వారు గ్రూపుగా ఏర్పడి సంబంధిత వ్యవసాయాధికారిని సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హార్బర్ అభివృద్ధి దర్బార్

- శరవేగంగా నిజాంపట్నం హార్బర్ రెండవ దశ పనులు
- చురుగ్గా బౌల్డర్స్ నిర్మాణం
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామంటున్న మత్స్యకారులు



మొగ సామర్థ్యం పెంపుదల చేస్తూ ఇరువైపులా వేగవంతంగా బౌల్డర్స్ ఏర్పాటు పనులు

రేపల్లె: నిజాంపట్నం హార్బర్ రెండవ దశ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఆధునికీకరణ పనుల్లో కీలకమైన బౌల్డర్స్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తీరప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి హార్బర్‌ల అభివృద్ధికి రూ.451 కోట్లు కేటాయించడంతో పనులు ప్రారంభమై, వేగవంతమయ్యాయి.

సకల సౌకర్యాలు..

హార్బర్ రెండవ దశలో ప్రధానంగా మోటరైజ్డ్ బోట్లు–1000, 15 మీటర్ల మెకనైజ్డ్ బోట్లు–500, 24 మీటర్ల టూనా లాంగ్ లైనర్స్–100 ఒకే సారి 1600 వివిధ రకాల బోట్లు నిలుపుకొనేందుకు 500 మీటర్లతో జెట్టీ నిర్మాణం, ప్రస్తుత మొగ సామర్థ్యంను పెంచటంతో పాటు మొగకు ఇరువైపులా 1570 మీటర్ల బౌల్డర్స్ ఏర్పాటుతో ఆధునికీకరించుట, ఆఫీసు బిల్డింగ్, రెస్ట్ రూమ్, ఐస్‌ప్లాంట్, ఓవర్ హెడ్ ట్యాంక్, సాలీడ్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, పార్కింగ్ ప్లేస్, ఆక్షన్ హాల్, బోటు బిల్డింగ్ యార్డ్, నెట్ రిపేర్ షెడ్, బీఎల్‌సీ పార్కింగ్, సోలార్ ప్యానల్స్‌తో పాటు ఇతర అధునాతన సౌకర్యాలతో హార్బర్ రెండవ దశ నిర్మాణ పనులు నిర్వహించే విధంగా విధివిధానాలను రూపొందించి పనులు నిర్వహిస్తున్నారు. ఎస్‌ఆర్‌కేఆర్ కన్‌స్ట్రక్షన్స్ పనులను వేగవంతంగా నిర్వహిస్తోంది.



చకచకా పనులు

ప్రస్తుతం హార్బర్ పనుల్లో అత్యంత కీలకమైన మొగ సామర్థ్యం పెంపుదల చేసే పనులను వేగవంతగా నిర్వహిస్తున్నారు. మొగ సామర్థ్యం పెంపుదలలో భాగంగా ఇరువైపులా బౌల్డర్స్ ఏర్పాటు పనులను చేస్తున్నారు. ఉత్తరం వైపు 1060 మీటర్లు, దక్షిణం వైపు సుమారు 1300 మీటర్ల మేర బౌల్డర్స్ పనులు జరగగా మిగిన పనులను వేగవంతంగా నిర్వహిస్తుండటంతో పాటు డ్రెజ్జింగ్ పనులు నిర్వహిస్తున్నారు.

ప్రస్తుత హార్బర్ పరిస్థితి..

1980లో 60 బోట్ల నిలుపుదల చేసే విధంగా 250 మీటర్లతో జెట్టీని రూపొందించారు. నాటి నుంచి హార్బర్ దినదినాభివృద్ధి చెందుతూ బోట్ల సంఖ్య గణనీయంగా పెరగటంతో జెట్టీ సమస్య తీవ్రంగా మారింది. దీంతో పాటు సముద్రంలోకి బోట్ల రాకపోకలకు ఏర్పాటు చేసిన మొగ సామర్థ్యం ప్రస్తుత నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే బోట్లకు తీవ్ర విఘాతంగా ఏర్పడటంతో మొగ వద్ద బోట్లు కింది భాగం తగిలి బోట్లు విరిగిపోవటం జరుగుతున్న పరిస్థితుల్లో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోవాల్సిన దుస్థితి నెలకొంది. విపత్తుల సమయంలో జెట్టీలో బోట్లు నిలుపుకొనే జాగాలేక కాలువ ఒడ్డున నిలుపుకోవటం వల్ల తుఫానుల సమయంలో బోట్లు దెబ్బతినటం వంటి సంఘటనలు పరిపాటిగా మారాయి. ఇకనుంచి ఈ కష్టాలకు చెక్ పడనుంది.

మొగ సామర్థ్యం పనులు వేగవంతం..



హార్బర్ అభివృద్ధి పనుల్లో భాగంగా మొగ సామర్థ్యం పెంపుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఆ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గతంలో బోట్లు సముద్రంలోకి వెళ్లాలంటే చాల ఇబ్బందులు పడేవారం. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతుండటంతో సముద్రంలోకి రాకపోకలు సవ్యంగా జరుగుతున్నాయి. హార్బర్ పనులు పూర్తయితే ఇతర ప్రాంతాల నుంచి బోట్లు వచ్చే అవకాశం ఉండటంతో వేలాది మందికి ఉపాధి కేంద్రంగా మారుతుంది. తీరప్రాంత ప్రజలు సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటారు.

– కన్నా శ్రీనివాసరావు, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, నిజాంపట్నం

సీఎం వైఎస్ జగన్ మేలును మరువలేం..



సముద్రంలోని బోట్లు రాకపోకల సమయంలో మొగ సామర్థ్యం సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. ఒక్కో సమయంలో బోట్లు మొగ వద్ద నేలకు ఢీకొని నష్టపోవాల్సిన పరిస్థితి. పరిస్థితిని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు గ్రహించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి హార్బర్ రెండవ దశ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి వేగవంతంగా పనులు నిర్వహింపజేస్తున్నారు. తీర ప్రాంత ప్రజలు సీఎం వైఎస్ జగన్ చేసిన మేలు మరువలేరు.

– మోపిదేవి శ్రీనివాసరావు, బోటు ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, నిజాంపట్నం

ప్రతిష్టాత్మకంగా గ్రామదర్శిని

- జిల్లాలో అమలుకు శ్రీకారం
- గృహ నిర్మాణాలు వేగవంతం
- అసైన్డ్ ల్యాండ్‌పై దృష్టి
- రీసర్వేకు ప్రాధాన్యం
- 'సాక్షి'తో బాపట్ల కలెక్టర్ రంజిత్ బాషా



సాక్షి ఇంటర్వ్యూ

సాక్షి ప్రతినిధి, బాపట్ల: గ్రామీణ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామదర్శిని కార్యక్రమాన్ని మొదలుపెట్టనున్నామని బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని, రీసర్వేకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌పై దృష్టి పెట్టడంతో పాటు అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

నెలలో 50 గ్రామాలు దర్శిస్తాం..

జిల్లాలో గ్రామదర్శిని కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్నాం. తొలుత 50 మంది అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేసి నెలలో 50 గ్రామాలను సందర్శిస్తాం. నేను కూడా ఒక గ్రామానికి వెళ్లి పరిశీలిస్తాను.

సమస్యలకు సత్వర పరిష్కారం...

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన కార్యక్రమం గ్రామదర్శిని. దీని ద్వారా గ్రామాల్లో గుర్తించిన చిన్నచిన్న సమస్యలు అక్కడికక్కడే పరిష్కారమవుతాయి. మిగిలిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తాం. జిల్లాలో త్వరలోనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

పేదల గృహనిర్మాణానికి ప్రాధాన్యం..

జిల్లాలో పేదలకు 30 వేల పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే పలు గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయి. పనులను మరింత వేగవంతం చేసి వీలైనంత త్వరగా గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాం.

అసైన్డ్ ల్యాండ్‌పై దృష్టి..

అసైన్డ్ ల్యాండ్‌పై దృష్టి పెడతాం. ఇందుకు కోసం రీసర్వేను ఉపయోగించుకుంటాం. మండల స్థాయి అధికారులతో మాట్లాడి ఇప్పటికే గుర్తించిన అసైన్డ్ ల్యాండ్‌ను నిబంధనల మేరకు నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకుంటాం.

రీసర్వే వేగవంతం..

మొదటి దశ రీసర్వే ఇప్పటికే పూర్తయింది. సర్వే రాళ్ల నాటే పనిలో ఉన్నాం. మలి దశ సర్వేను మరింత వేగవంతం చేస్తాం. రీసర్వేతో భూసమస్యలు పరిష్కారమవుతున్నాయి.

లంక భూములపై సర్వే..

లంక భూములకు సంబంధించి సర్వే జరుగుతోంది. త్వరలో సర్వే పూర్తి చేస్తాం. ఆ తర్వాత అర్హులకు వారి భూములకు సంబంధించి వారికి సర్వ హక్కులు కల్పిస్తాం.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

అర్హులందరికీ ఇప్పటికే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుంది. ఎవరైనా అర్హులకు పథకాలు అందకుంటే అటువంటి వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందిస్తాం.

లోపరహితంగా ప్రజాపంపిణీ వ్యవస్థ..

పేదలకు అందాల్సిన నిత్యావసరాలు పక్కదారి పడితే చూస్తూ ఊరుకునేది లేదు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం. పేదలకు నిత్యావసర సరుకులు అందేలా చర్యలు చేపడతాం.

ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా...

అద్దంకి, పర్చూరు ప్రాంతాల నుంచి గ్రానైట్ ఎగుమతి అవుతుందని తెలుసు. అక్రమ రవాణాపై విచారణ జరుపుతాం. వాస్తవమని తేలితే చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ, జీఎస్టీకి ఎవరు గండి కొట్టినా ఊరుకునేది లేదు.

గొలుసు దొంగల ముఠా అరెస్ట్

- పోలీసుల అదుపులో నలుగురు యువకులు
- నిందితుల్లో ఒకరు ఎంబీఏ విద్యార్థి
- రూ. 15 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు, రెండు స్కూటీలు స్వాధీనం



మాట్లాడుతున్న ఏఎస్పీ శ్రీనివాసరావు, పక్కన డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజశేఖర్ రెడ్డి

నగరంపాలెం: ఒంటరి మహిళల మెడల్లో బంగారు గొలుసులు తెంచుకుపోయే నలుగురు యువకుల ముఠాను పట్టాభిపురం, పెదకాకాని పోలీసులు అరెస్ట్ చేసినట్లు జిల్లా ఏఎస్పీ (క్రైం) ఎ.శ్రీనివాసరావు తెలిపారు. రూ.15 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు, రెండు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని స్పందన హాల్‌లో మంగళవారం కేసు వివరాలను ఏఎస్పీ వెల్లడించారు.

పట్టాభిపురం, పెదకాకాని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇటీవల బంగారు గొలుసు తెంచుకుపోయే ఘటనలపై ఫిర్యాదులందాయని, జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు ముమ్మరం చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో మంగళవారం సాయంత్రం గుజ్జనగుండ్లలోని పార్కు వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న సంగడిగుంట రెడ్లబజార్ మూడో వీధికి చెందిన యక్కంటి తులసీరామిరెడ్డి అలియాస్ రాము, ఎల్‌ఆర్ కాలనీ వాసి కంచర్ల సాయికుమార్ అలియాస్ బుజ్జి, సంగడిగుంట పవర్‌పేట 4వ వీధికి చెందిన మేడికొండూరు విశాల్‌కుమార్, ఎల్‌ఆర్ కాలనీ ప్రత్తిపాటి వారి వీధికి చెందిన పెద్దింటి గోపాలసాయిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు చెప్పారు. ఈ నలుగురు యువకులు ముఠాగా ఏర్పడి చోరీలు చేసినట్లుగా ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి, సుమారు రూ.15 లక్షలు విలువ చేసే 230 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు స్కూటీలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల్లో తులసీరామిరెడ్డి చౌడవరంలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతుండగా, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, చెడు వ్యసనాలకు బానిసగా మారి, అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనే దురాశతో స్నేహితులైన సాయికుమార్, విశాల్‌కుమార్‌తో జత కట్టి, పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 8 చోరీలు, పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకటి చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. చోరీ చేసిన నగలను గోపాలసాయి విక్రయించి, ఆ సొమ్ము ముగ్గురికి ఇచ్చి, మిగతా తన వాటాగా బంగారం తీసుకునేవాడని తెలిపారు. పశ్చిమ ఇన్‌చార్జి డీఎస్పీ పి.శ్రీనివాస రావు, పట్టాభిపురం పీఎస్ సీఐ ఎస్వీ రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ ఏక్‌నాథ్, సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

నేడు 'జగనన్న వసతి దీవెన' విడుదల

- జిల్లా వ్యాప్తంగా 30,611 మంది అర్హులు
- రూ.30 కోట్లకుపైగా నిధుల కేటాయింపు

బాపట్ల అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్ద పీట వేస్తోంది. పేదవాడికి విద్య చేరువ కావాలనే లక్ష్యంతో అనేక పథకాలు ప్రవేశ పెడుతోంది. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో విద్యార్థి పాఠశాలకు వచ్చినప్పటి నుంచి వారి బాగోగులన్నీ ప్రభుత్వమే చూస్తోంది. ఇందులో భాగంగా విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు అమలు చేస్తోంది. తాజాగా బుధవారం జగనన్న వసతి దీవెన పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేయనుంది.

జిల్లాలో 30 వేల మందికిపైగా అర్హులు..

నేడు అనంతపురం జిల్లా నడపల గ్రామంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న వసతి దీవెన పథకాన్ని ప్రారంభించనున్నారు. ఇప్పటికే మూడు విడతల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం నాలుగో విడత కూడా ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా నుంచి ఎమ్మెల్యే కోన రఘుపతి, కలెక్టర్ రంజిత్ బాషా, విద్యాశాఖ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న వసతి దీవెన పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొననున్నారు. జిల్లా వ్యాప్తంగా 30,611 మంది విద్యార్థులు జగనన్న వసతి దీవెన పథకానికి అర్హత సాధించారు. ఇందులో సాంఘిక సంక్షేమ పాఠశాలల నుంచి 8,587 మంది విద్యార్థులు, గిరిజన సంక్షేమ పాఠశాల నుంచి 990 మంది, బీసీ సంక్షేమం నుంచి 10,871 మంది, ఈబీసీ విద్యార్థులు 5,552 మంది, ముస్లిం మైనారిటీ పాఠశాలల నుంచి 1,892 మంది, కాపు విద్యార్థులు 2,613 మంది, క్రిస్టియన్ మైనారిటీ 136 మంది విద్యార్థులు ఉన్నారు.

జిల్లా వ్యాప్తంగా రూ.29 కోట్లపైనే..

జగనన్న వసతి దీవెన పథకంలో భాగంగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు నేరుగా జమ చేయనున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కిన వెంటనే తల్లుల ఖాతాల్లోకి నగదు జమకానుంది. జిల్లా వ్యాప్తంగా రూ.29,16,45,000లు ప్రభుత్వం జగనన్న వసతి దీవెన పథకం కింద అందించనుంది. ఇందులో భాగంగా సాంఘిక సంక్షేమం నుంచి 7,698 మంది తల్లులు, గిరిజన సంక్షేమం నుంచి 899 మంది, బీసీ సంక్షేమం నుంచి 9,695 మంది, ఈబీసీ నుంచి 5,005 మంది, ముస్లిం మైనారిటీ నుంచి 1,713 మంది, కాపుల నుంచి 2,311 మంది, క్రిస్టియన్ మైనారిటీ నుంచి 118 మంది తల్లుల ఖాతాల్లో నగదు జమ కానుంది.

టిడ్కో ఇళ్ల నిర్మాణాలు వేగవంతమవ్వాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

బాపట్ల: టిడ్కో గృహాలు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. టిడ్కో గృహ నిర్మాణాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం ఆయన తన చాంబర్లో సమావేశం నిర్వహించారు. పేద ప్రజల కోసం నిర్మించతలపెట్టిన టిడ్కో గృహాలను విధించిన గడువులోగా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లా పరిధిలోని అద్దంకి పట్టణంలో 960 గృహాలు నిర్మిస్తుండగా, రేపల్లె పట్టణంలో 1,344 గృహ నిర్మాణాలు వివిధ స్థాయిలో నిలిచిపోయాయని టిడ్కో అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రేపల్లె పట్టణంలో ఎస్.పి.సి.ఎల్ కంపెనీ నిర్మిస్తుండగా రూ.120 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉండడంపై కలెక్టర్ ఆరా తీశారు. అద్దంకి పట్టణంలో ఎల్‌అండ్‌టీ కంపెనీ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని, ఆ సంస్థకు రూ.100 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం సంబంధిత ఏజెన్సీలకు నోటీసులు జారీ చేసినప్పటికీ పనులు మొదలు పెట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. తదుపరి సమావేశానికి ఏజెన్సీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. అద్దంకి పట్టణం మూర్తువారిపాలెం 1.5 ఎకరా భూమి కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అలాగే గుంజువారిపాలెంలో మరో 3 ఎకరాల భూమి సేకరించాలని కలెక్టరు చెప్పారు. భూసేకరణ కోసం అవసరమైన రూ.45 లక్షల నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. పట్టణ ప్రాంతాలలోని జగనన్న కాలనీలలో చేపట్టిన గృహనిర్మాణాలు 3 నెలలలోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. టిడ్కో కార్యనిర్వాహక ఇంజినీరు జి.ప్రసాదరావు, ఎల్‌డీఎం కృష్ణానాయక్, మెప్మా పీడీ పి.వి.నారాయణ, మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

గజాపురం అటవీ ప్రాంతంలో పులుల సంచారం

దాడిలో ఆవు మృతి



పులి అడుగు జాడలు

దుర్గి: పల్నాడు జిల్లా నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయం పరిధిలోని గజాపురం అటవీ ప్రాంతంలో రెండు పెద్దపులులు సంచరిస్తున్నట్లు సమాచారం. అటవీ శాఖాధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. రెండు రోజుల క్రితం గజాపురం అటవీ ప్రాంతంలో రెండు పెద్దపులులు దాడి చేయడంతో ఓ ఆవు మృతి చెందింది. గ్రామస్తులు మృతి చెందిన ఆవును చూసి సమాచారాన్ని అటవీ శాఖాధికారులకు తెలపటంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. దాడి చేసిన విధానాన్ని బట్టి అధికారులు పెద్ద పులులు దాడిచేసినట్లు నిర్ధారించారు. పులులు ఆవు వెనుక భాగాన్ని ఎక్కువగా గాయపరుస్తాయని వివరించారు. వీటి ఆధారాలతో సమీప ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా పెద్ద పులులు నడిచిన కాలి ముద్రలు గుర్తించారు.

వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



పోలీసులు స్వాధీనం చేసుకున్న నాటుసారా డ్రమ్ములు

- 15 లీటర్ల నాటుసారా స్వాధీనం
- వెదుళ్లపల్లి పరిధిలో పోలీసుల కార్డన్ సెర్చ్

బాపట్లటౌన్: నాటుసారా తయారుచేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసులు మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మండలంలోని వెదుళ్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో భూమిలో పాతిపెట్టి ఉన్న 1,000 లీటర్ల బెల్లం ఊటను వెలికితీసి ధ్వంసం చేయటం జరిగిందన్నారు. వీటితోపాటు 15 లీటర్ల నాటు సారాయి, 3 కేజీల నల్లబెల్లం, 1 కేజీ సూపర్ పాస్పెట్, 20 కేజీల కరక్కాయలను సీజ్ చేయటం జరిగిందన్నారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా బేతపూడి గ్రామంలో స్టువర్టుపురం రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్నరైల్వేస్టేషన్ సమీపంలోని పోరంబోకు ప్రాంతంలో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 10 ప్లాస్టిక్ డ్రమ్ముల్లో భూమిలో పాతిపెట్టిన 1,000 లీటర్ల బెల్లపుఊటను వెలికితీసి ధ్వంసం చేశామన్నారు. 15 లీటర్ల నాటు సారా, 3 కేజీల నల్లబెల్లం, 1 కేజీ సూపర్ పాస్పెట్, 20 కేజీల కరక్కాయలను కనుగొని సీజ్ చేయటం జరిగిందన్నారు. నాటుసారా తయారీ, క్రయ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ అమలు పరుస్తున్నామని, అవసరమైతే జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమని, నాటుసారా తయారీకి కావలసిన ముడిసరుకులు అమ్మిన వారిపైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు.

బజరంగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న



గోరటి వెంకన్నను సత్కరిస్తున్న బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ, శ్రీనివాసరావు, సుధాకరరెడ్డి

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరులోని బజరంగ్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రఖ్యాత కవి, గాయకులు, వాగ్గేయకారులు, తెలంగాణ శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న కొనియాడారు. మానవ తప్పిదాలతో కలుషితం చేసుకుంటున్న పర్యావరణాన్ని రక్షించుకునే ప్రయత్నం చేయడం, పరిసరాలను ప్లాస్టిక్ రహితంగా మలచుకోవాలన్న భావనతో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా, గొప్ప మానవీయ దృక్పథంతో థలసేమియా చిన్నారుల కోసం 1,469 మంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి వారికి అందజేయడం వంటి భారీ కార్యక్రమాలను నిర్వహించిన బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అభినందనీయులని గోరటి వెంకన్న పేర్కొన్నారు. పట్టాభిపురంలోని బజరంగ్ కార్యాలయానికి మంగళవారం విచ్చేసిన గోరటి వెంకన్నకు బజరంగ్ ఫౌండేషన్ కార్యాక్రమాలను వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ వివరించారు. బజరంగ్ సామాజిక సేవా సంక్షేమ కార్యాక్రమాలు, జగన్నామ సంక్షేమ సంవత్సర కార్యక్రమాలను గోరటి వెంకన్న పరిశీలించి అభినందించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ కేవలం వ్యాపార దృక్పథమే కాకుండా చుట్టూ ఉన్న సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సేవా కార్యక్రమాలను చేపట్టడం మానవ సంబంధాల పట్ల సంస్థ నిర్వాహకులకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. సంస్థలోని వారందరిలో కనిపిస్తున్న ప్రశాంతమైన నిబ్బరమైన ప్రవర్తన ఇతరుల కోసం తాము చేయగలిగినదంతా చేయాలన్న దృక్పథం నుంచి వచ్చిందన్నారు. అటువంటి గొప్ప భావనను తన చుట్టూ ఉన్నవారిలో నెలకొల్పే విధంగా పలు కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తున్న అంబటి మురళీకృష్ణను అభినందించారు. తన ప్రసంగంలో భాగంగా కొండ తానెంత నిబ్బరంగా బలంగా నిలిచి ఉంటుందో తెలియజేస్తూ ఒక పాటను పాడి వినిపించారు. అలాగే నిస్వార్థ జీవన విధానంతో స్వచ్ఛమైన జీవనాన్ని సాగించే పక్షుల మాదిరి జీవించాలన్న సందేశంతో కూడిన ఓ పుల్లా పుడకా అంటూ సాగే పాటను తన అద్భుత గళంతో పలికించి సభను ఉర్రూతలూగించారు. అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి పాటల్లో పల్లె సొగసులకు, ప్రకృతి సోయగాలకు, మానవ ప్రవృత్తికి తాత్విక ధోరణులతో సాగే అపురూపమైన పాటలను రచించి, గానం చేసే జానపద వాగ్గేయకారులు గోరటి వెంకన్న అని తెలిపారు. బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ, సభ్యులు కలిసి గోరటి వెంకన్న ను సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత తాడి ప్రకాష్, బజరంగ్ ఫౌండేషన్ డైరెక్టర్ సిద్దినేని శ్రీనివాసరావు, ప్రాజెక్టు మేనేజర్ సుధాకరరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల భవనాన్ని వేగంగా నిర్మించాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా



బాపట్లలోని మెడికల్ కళాశాల పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

బాపట్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైద్యకళాశాల భవనాన్ని వేగంగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా చెప్పారు. బాపట్లలోని జమ్ములపాలెం సమీపంలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్యకళాశాల భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యకళాశాల ప్లాన్, స్థలం, నిర్మాణ పనులను పరిశీలించిన తదుపరి నిర్మాణాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజల కోసం నిర్మిస్తున్న వైద్య కళాశాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. బాపట్ల జిల్లా ప్రజల కోసం వైద్య కళాశాలను రూ.505 కోట్ల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. 330 పడకలతో వైద్య కళాశాల నిర్మాణం జరుగుతుండగా 2024 సంవత్సరంలో వైద్య సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. 2025 సంవత్సరానికి వైద్య కళాశాల ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్యశాలతోపాటు వైద్య విద్యార్థుల తరగతి గదులు, విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా వసతిగృహాలు, భోజనశాల, వైద్య విద్యార్థులకు బోధించే అధ్యాపకులకు సైతం వసతిగృహాలు నిర్మిస్తున్నట్లు వివరించారు. భవన నిర్మాణాల పునాది, భూమి చదును చేయడానికి అధిక వ్యయం అవుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఇంజినీర్లు కలెక్టరుకు వివరించారు. భవననిర్మాణ సామగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని కలెక్టర్‌కు చెప్పారు. వైద్య కళాశాల భవన నిర్మాణానికి అవసరమైన సామగ్రి త్వరగా వచ్చేలా అన్నీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంబంధిత శాఖల అధికారులతోనూ ఆయన మాట్లాడారు. భవన నిర్మాణంలో జాప్యం ఉండరాదన్నారు. నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు వేగంగా చేపట్టాలని సంబంధితశాఖ అధికారులు, ఇంజినీర్లను ఆయన ఆదేశించారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషాతోపాటు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి ఎస్.విజయమ్మ, ఏపీఎంఐడీసీ కార్యనిర్వాహక ఇంజినీర్ బి.శ్రీధర్‌ప్రసాద్, ఆర్డీఓ జె.రవీందర్, తహసీల్దార్ సుధారాణి, డిప్యూటీ ఈఈ భాగ్యలక్ష్మి, సతీష్, సంస్థ ప్రాజెక్టు మేనేజరు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఏడాది జైలు

నరసరావుపేటటౌన్: చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఏడాది జైలుతో పాటు ఫిర్యాదుదారుడికి రూ.6 లక్షల పరిహారం చెల్లించేలా 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఒ.వెంకటనాగేశ్వర రావు మంగళవారం తీర్పు చెప్పారు. పట్టణానికి చెందిన ప్రసాద్ వద్ద 2010 ఆగస్టు 25వ తేదీన చైతన్య రూ.5 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. చెల్లింపులో భాగంగా చెక్కు అందజేశాడు. ఖాతాలో నగదు లేకపోవటంతో బాధితుడు కోర్టును ఆశ్రయించాడు. నేరం రుజువు కావటంతో 2020 డిసెంబర్ 31వ తేదీన నిందితుడికి ఏడాది జైలు, రూ.6 లక్షల పరిహారం చెల్లించేలా నరసరావుపేట మొదటి అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ తీర్పు చెప్పారు. తీర్పుపై నిందితుడు జిల్లా కోర్టుకు అప్పీలు చేసుకోవటంతో దిగువ కోర్టు విధించిన శిక్షను యథావిధిగా ఖరారు చేస్తూ తీర్పు చెప్పారు.

27న నిధి ఆప్‌కే నికత్

ఒకే రోజున ఆరు జిల్లాల్లో నిర్వహణ

గుంటూరుఎడ్యుకేషన్: గుంటూరులోని ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్) ప్రాంతీయ కార్యాలయ ఆధ్వర్యంలో ఈనెల 27న నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్ ఇంద్రనీల్ ఘోష్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు కృష్ణనగర్‌లోని పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంతోపాటు కృష్ణా, ప్రకాశం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని దుగ్గిరాల, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఈనెల 27న ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు రెండు సెషన్ల వారీగా యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు ఇతర వాటాదారులు, లబ్ధిదారులతో పరస్పరం ముఖాముఖి చర్చలు జరుగుతాయని తెలిపారు. పీఎఫ్ భాగస్వామ్య యజమానులందరూ కార్యక్రమానికి విధిగా హాజరు కావాలని సూచించారు. ఫిర్యాదులు ఉంటే వాటిని పరిష్కరించేందుకు వీలుగా ఉద్యోగులతోపాటు పింఛనుదారులందరి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిధి ఆప్‌కే నికత్ కార్యక్రమానికి హాజరుకాగోరు వాటాదారులు, ఇతర శాఖల అధికారులు సూచనలు చేయవచ్చని తెలిపారు.

నిధి ఆప్‌కే నికత్ వేదికలు

గుంటూరు జిల్లా దుగ్గిరాలలోని సీసీఎల్ ప్రొడక్ట్స్ ఇండియా లిమిటెడ్, కృష్ణా జిల్లా ఆగిరిపల్లి మండలం గొల్లగూడెంలోని కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్, ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలంలోని బీవీఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల, ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, బాపట్ల జిల్లా కుంచనపాలెంలోని ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్, పల్నాడు జిల్లా మాచర్లలోని పటసాల ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ సమావేశ మందిరంలో జరగనున్నాయి.

న్యాయమూర్తుల సేవలు అభినందనీయం

పీడీజే వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి

గుంటూరులీగల్: బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులు ఇక్కడ అందించిన సేవలు అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి ప్రశంసించారు. ఇటీవల బదిలీ అయిన నాలుగో అదనపు జిల్లా జడ్జి జి.రామగోపాల్, ఒకటో అదనపు సీనియర్ సివిల్ జడ్జి డి.విజయసారథిరాజు, రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.వి.శేషమ్మ, నాలుగో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎ.సునీత రాణి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ కె.రత్నకుమార్‌కి అభినందన కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి బార్ అధ్యక్షుడు కె.వి.కె.సురేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో గుంటూరు జిల్లా న్యాయవ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సుప్రీంకోర్టు వరకు వివిధ హోదాలలో జిల్లాకు చెందిన వారు ఉండటం ప్రశంసనీయం అన్నారు. జిల్లాలో విభిన్నమైన కేసులు వస్తుంటాయని, తద్వారా న్యాయమూర్తులు, న్యాయవాదులు కొత్త విషయాలు తెలుసుకుంటారని తెలియజేశారు. బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో జీబీఏ న్యాయవాదుల సహకారం అభినందనీయమన్నారు. అనంతరం వీరిని సన్మానించారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు దాసరి ఉమామహేశ్వరరావు, ప్రధానకార్యదర్శి వంశీకృష్ణ, కార్యవర్గ సభ్యులు షేక్ సైనా, జి.విజయరాజకుమార్, స్వాతి, ఆదిలక్ష్మి, అనూరాధ, పి.రాజేష్, రాయపూడి శ్రీనివాసరావు, జి.శ్రీలక్ష్మి, పర్చూరి నంద, సీనియర్ న్యాయవాదులు చెరుకూరి సత్యనారాయణ, వై.కోటేశ్వర రావు, జి.శాంతకుమార్, అంకినీడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుమార్తె వివాహానికి నగదు కానుక



నగదు, వస్త్రాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పాటుపడుతున్న కార్యకర్త కుమార్తె వివాహానికి ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి అండగా నిలిచారు. సంపత్‌నగర్‌లో నివసిస్తున్న యద్దనపల్లి బాలరాజు కుమార్తె వివాహం మే నెల 7వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో మంగళవారం బాలరాజు ఇంటికి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి స్వయంగా వెళ్లి ఆయన కుమార్తెను ఆశీర్వదించటంతో పాటు రూ.లక్ష, నూతన వస్త్రాలను పెళ్లి కానుకగా బహుకరించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ పార్టీ పట్ల విధేయత, నాయకత్వం పట్ల నిబద్ధత గల కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ ఎప్పుడూ తోడు-నీడగా నిలుస్తుందన్నారు. తమ నాయకుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్గంలో నడిచే తామంతా కార్యకర్తల ప్రతి కష్టంలో, అవసరంలో ఆసరాగా నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, స్థానిక కార్పొరేటర్ యోగేశ్వరరావు, స్థానిక నేతలు కంతేటి శ్యామ్, యద్దనపల్లి పుష్పరాజు, టెంట్ హౌస్ బాబు, సోమి కమల్, మల్లవరపు బుజ్జి, రామిశెట్టి రవి, ఖాజా మొహిద్దీన్ ఉన్నారు.

డబ్బులడిగిందని కాటాతో దాడి

కారంచేడు: పండ్లు అప్పు తీసుకొని తన డబ్బులు అడిగినందుకు కాటాతో దాడి చేసింది ఓమహిళ. ఈ ఘటన స్వర్ణ గ్రామంలోని స్వర్ణమ్మతల్లి గుడి సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. పాత చీరాలకు చెందిన రమణ అనే మహిళ ప్రతి రోజూ చీరాల నుంచి వివిధ రకాల పండ్లు తీసుకొని మండలంలోని స్వర్ణ గ్రామంలోని స్వర్ణమ్మతల్లి గుడి సమీపంలో బండిపై పెట్టుకొని అమ్ముకుంటుంది. ఈ క్రమంలో మండంలోని జరుబులవారిపాలెం గ్రామానికి చెందిన కోటేశ్వరమ్మతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయంతో గత కొన్ని రోజుల క్రితం పండ్లు అప్పుగా తీసుకొని వెళ్లింది. అప్పుగా తీసుకున్న పండ్ల డబ్బులు ఇవ్వాలని రమణ కోరింది. అక్కడ ఇద్దరి మధ్య వాదనలు, తోపులాటలు జరిగాయి. ఈ క్రమంలో బండి మీద ఉన్న కాటా తీసుకొని కోటేశ్వరమ్మ రమణ తలపై దాడి చేయడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. అపస్మారక స్థితికి చేరుకున్న రమణను 108లో చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక మహిళా పోలీసు వివరాలు సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వేటపాలెం: బంధువుల ఇంట్లో వేడుకకు హాజరవడానికి వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొత్తపాలెం రోడ్డులో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామానికి చెందిన ముప్వ రమేష్ (50) కొత్తపాలెం గ్రామంలో జరుగుతున్న బంధువుల ఫంక్షన్‌కి బైక్‌పై బయలుదేరాడు. దత్తాత్రేయ దేవస్థానం దగ్గరలోకి వచ్చేసరికి బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టాడు. బైక్ నడుపుతున్న రమేష్ రోడ్డుపై పడటంతో తలకు గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం జరగడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై జీ సురేష్ ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబానికి సమాచారం అందించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

మలేరియాను అరికట్టేందుకు కృషి చేయాలి

డీఎంహెచ్‌ఓ విజయమ్మ



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రదర్శనను డీఎంహెచ్ఓ అధికారి డాక్టర్ జయమ్మ

బాపట్ల: మలేరియాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎంహెచ్‌ఓ విజయమ్మ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బాపట్లలో మంగళవారం ప్రదర్శన, మానవహారం నిర్వహించారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత, దోమల నివారణకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫ్రైడేని డ్రైడేగా నిర్వహించుకుందామని అన్నారు. కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి రాజకుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ఇస్మాయిల్, సూపర్‌వైజర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

డ్వామా పీడీ శంకర్‌నాయక్



కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న పీడీ శంకర్‌నాయక్

వేటపాలెం: ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డ్వామా పీడీ శంకర్‌నాయక్ సిబ్బందిని ఆదేశించారు. మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింది జరుగుతున్న ఫిష్‌పాండ్, నర్సరీలను పీడీ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూలీలకు వంద శాతం పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరిగే ప్రాంతంలో ఎటువంటి అవకతవకలు జరకుండా చూడాలని తెలిపారు. ముందుగా ఫిష్‌పాండ్ పనులు, ఎన్ఆర్‌జీఎస్ పథకం కింద నర్సరీని పీడీ పరిశీలించారు. కూలీలకు పని ప్రాంతంలో అందిస్తున్న సౌకర్యాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు ఏర్పాటు చేసిన మజ్జిగను పంపిణీ చేశారు. వీరి వెంట ఎంపీడీఓ ఎంవీఎస్ శర్మ, చీరాల క్లస్టర్ ఏపీడీ రాజేష్, పంచాయతీ సెక్రటరీ శివలీల, ఏపీవో సుధారాణి పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడాకారుడికి సన్మానం



శివనాగిరెడ్డిని అభినందిస్తున్న జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు

జే.పంగులూరు: అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడిని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సన్మానించింది. మార్చి 20 నుంచి 23వ తేదీ వరకు అసోం రాష్ట్రంలోని త్రిపురపురం పట్టణంలో జరిగిన 4వ ఏషియన్ ఖోఖో అంతర్జాతీయ పోటీల్లో మనదేశం బంగారు పతకం సాధించింది. ఈ జట్టులో మన రాష్ట్రం నుంచి అట్ల శివనాగిరెడ్డి కీలక పాత్రం పోషించి బంగారు పతకం వచ్చేందుకు ఎంతో కృషిచేశాడు. మంగళవారం బాపట్ల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధ్వర్యంలో కే పాల్ శివనాగిరెడ్డిని అభినందించారు. శివనాగిరెడ్డి పంగులూరు ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడెమీలో కోచ్ మేకల సీతారామిరెడ్డి వద్ద గత 10 ఏళ్లగా శిక్షణ పొందుతున్నాడు. కార్యక్రమంలో రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి, జిల్లా కబడ్డీ కోచ్ పి శైలజ, అథ్లెటిక్స్ కోచ్ ఉదయభాస్కర్, కే శివింద్రి పాల్గొని అభినందించారు.

తిరునాళ్ల ప్రశాంత వాతావరణంలో జరగాలి

ఎస్పీకి ఆహ్వానపత్రిక అందజేసిన వైఎస్సార్‌సీపీ చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్



ఎస్పీ వకుల్‌జిందాల్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

బాపట్లటౌన్: వేటపాలెం మండలం కఠారివారి పాలెంలో ఈనెల 27, 28, 29 తేదీల్లో జరిగే తిరునాళ్ల ప్రశాంత వాతావరణంలో జరగాలని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ తెలిపారు. ఈనెల 27 నుంచి 29 తేదీ వరకు కఠారివారిపాలెంలో జరిగే తిరునాళ్లకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంగళవారం ఎస్పీ వకుల్‌జిందాల్‌కు అందజేశారు. కరణం వెంకటేష్ మాట్లాడుతూ తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని ఎస్పీని కోరారు. ఆహ్వాన పత్రిక అందించిన వారిలో గ్రామ పెద్ద కాపు కఠారి వెంకటేశ్వర్లు, చిన్న కాపు కఠారి తిరుపతయ్య, మూడో కాపు కొండూరి బాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయమే శ్రీరామరక్ష

క్షేత్ర దినోత్సవంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె.రాజకుమారి



మొక్కజొన్న పైరును పరిశీలిస్తున్న జేసీ రాజకుమారి

దావులూరు(తెనాలి): రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయశాఖ, రైతుసాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొల్లిపర మండలం దావులూరు గ్రామంలో అభ్యుదయ రైతు గొట్టిముక్కల శ్రీధర్ పంట పొలంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం అనే ప్రభుత్వ నినాదంలో భాగంగా ఏర్పాటైన క్షేత్ర దినోత్సవంలో జిల్లా జాయింట్ కలెక్టర్, వ్యవసాయ సలహా బోర్డు కన్వీనర్ జె.రాజకుమారి పాల్గొన్నారు. రైతు శ్రీధర్ పంటపొలంలో మొక్కజొన్న పైరును పరిశీలించారు. ఆరోగ్యకరంగా ఉన్న పంట మంచి దిగుబడినిస్తుందన్న భావన కొచ్చారు. ప్రకృతి వ్యవసాయంలో సాగుచేసిన ఉత్పత్తులతో కూడిన స్టాల్‌ను పరిశీలించారు. రైతుల అనుభవాలను తెలుసుకున్నారు. సభకు జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. జాయింట్ కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ పూర్వకాలంలో రైతులు, రైతు కుటుంబాలు నిత్యం పంట పొలంలో శ్రమించేవారని గుర్తుచేశారు. ఇంట్లో గేదెలు, ఆవులు, వాటి మలమూత్రాలను పొలాలకు వేస్తూ, రసాయనాలను అతి తక్కువగా వినియోగించేవారని చెప్పారు. మళ్లీ పాత వ్యవసాయ విధానాలను తెలుసుకుని మనంతట మనమే ఆచరించటానికి ప్రయత్నం చేస్తుండటం గొప్ప పరిణామంగా చెప్పారు. జిల్లాలో 21 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం జరుగుతోందని, దీనిని లక్ష ఎకరాలకు విస్తరించాలనే ప్రయత్నం మంచిదన్నారు. ప్రకృతి విధానంలో రైతుకు పెట్టుబడి తగ్గుతుందనీ, దిగుబడులు పెరుగుతాయని చెప్పారు. మరోవైపు భూమి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అభ్యుదయ రైతు గొట్టిముక్కల శ్రీధర్ పంటలసాగులో తన అనుభవాలను వివరించారు.

పసుపు రైతుల వినతిపై స్పందన

సభానంతరం అక్కడే ఉన్న రైతులు పసుపు పంటను దుగ్గిరాల మార్కెట్ యార్డులో విక్రయించాలంటే ముందుగా ఆర్‌బీకేల్లో నమోదు చేయమంటున్నారని, ఆర్‌బీకేలకు వెళితే, ఆన్‌లైన్‌లో నమోదుకు ఇంకా అవకాశం ఇవ్వలేదని సిబ్బంది చెబుతున్నారని జాయింట్ కలెక్టర్ రాజకుమారి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన జేసీ రాజకుమారి మాట్లాడుతూ పసుపు కొనుగోలుకు రైతుల పేర్లు నమోదు చేయటానికి ఆన్‌లైన్‌లో పోర్టల్ ఓపెన్ చేస్తున్నట్టు తెలిపారు. రేపట్నుంచి పసుపు రైతులు రైతు భరోసా కేంద్రాల్లో సంబంధిత వివరాలను అందజేసి, ఆన్‌లైన్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. ఇదేవిషయాన్ని ఆర్‌బీకే సిబ్బందికి చెబుతూ నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజరు రాజకుమారి, తెనాలి ఏడీఏ వెంకట్రావు, మండల తహసీల్దారు జి.నాంచారయ్య, ఎంపీడీవో పి.శ్రీనివాసులు, దావులూరు సెక్టార్ సీఆర్‌పీ పరిశుద్ధ కుమారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt 8008145999

SPOKEN ENLGISH
■ఇంగ్లీషు 60 రోజులలో 60 గం॥లతో ఆన్‌లైన్ క్లాసులు వాట్సప్ ద్వారా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజుల ఫ్రీ క్లాసులకు హాజరుకండి. ప్రామాణిక, గుంటూరు 9440539029

REAL ESTATE
■నూతన పల్నాడుజిల్లా నరసరావుపేట మునిసిపల్ లిమిట్స్ దగ్గరగా నూతన ఓడరేవు బైపాస్‌రోడ్ ప్రక్కన నూతన వెంచర్స్‌లో 1 సెంటు 2,50,000, 2లక్షలు, 1,80,000/- 9908188866

HOUSE FOR SALE
■గుంటూరు బ్రాడీపేట 2/20లో 136 చ॥గ॥ రేకుల ఇల్లు అమ్మబడును. క్లియర్ టైటిల్ పడమర ఫేసింగ్. సంప్ర॥ 9848589170

TOLET
■గుంటూరు JKC కాలేజ్ రోడ్ అడవితక్కెళ్ళపాడు నందు ఇండిపెండెంట్ హౌస్ 2BHK అన్ని సౌకర్యాల విశాలమైన స్థలం కలిగిన ఇల్లు అద్దెకు కలదు. సంప్ర॥ 9422872748

SERVICES

BUSINESS OFFER
■అద్భుతమైన ఆదాయ అవకాశం. గుంటూరు సిటీని ఆనుకొని ఉన్న మా వెంచర్స్‌లో ప్లాట్లు సేల్స్ చేయుచూ లక్షల్లో ఆదాయం పొందండి. పూర్తి సపోర్ట్ ఇవ్వబడును. 83175 28192

GOLD FINANCE
■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥: 96590 57777
■బంగారం బ్యాంకులలో/ వడ్డీ వ్యాపారస్తుల వద్ద తాకట్టులో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
■బంగారం బ్యాంకులలో/ వడ్డీ ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ ✆ 76508 91999
■సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నది ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ఎడిషన్ రూ.475/- [illegible] రూ.100 [illegible]

WANTED
■తెనాలి లోకల్ నందు మరియు చేబ్రోలులో పనిచేయుటకు సెక్యూరిటి గార్డులు కావలెను. సమయం 8గం॥లు మరియు 12 గం॥లు వారి అనుభవం బట్టి వేతనం కలదు. ✆ 9866228570/9493648570
■ప్రముఖ కాలేజి నందు వాచ్‌మెన్‌గా పని చేయుటకు భార్య భర్తలు కావలెను. వసతి కల్పించబడును. జీతం పనిని బట్టి 10,000/- నుండి 12,000/- వరకు ఇవ్వబడును. 8008556088
■ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్‌మాల్స్, Ltd కంపెనీల్లో 10th,ఇంటర్,డిగ్రీ,B.Tech చదివి ఖాళీగా ఉంటున్న వారికి మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్ వర్క్. సంప్ర: 9983255441
■హాస్టల్‌లో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. (స్త్రీలు మరియు పురుషులు) విద్యార్హతలు: 10th లేదా Inter లేదా Any Degree వయస్సు: 21 Plus, జీతము: Rs. 10000/- to 14000/- ఇవ్వబడును. ఉచిత భోజనము మరియు వసతి కల్పించబడును. నోటీస్ పీరియడ్ ఇచ్చి జాబ్ ఎప్పుడైనా మానెయ్యెచ్చు. దూర ప్రాంతముల వారికి ఇంటికి వెళ్ళే విధంగా శెలవులు ఇవ్వబడును. మాస్టర్‌మైండ్స్ కాలేజి, గుంటూరు. ఫోన్: 82487 22289
■గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో ఇంటిపని, వంటపని చేయుటకు స్త్రీ కావలెను. ఫ్యామిలీకి వసతి కల్పించబడును. Contact: 9866223338
■అకౌంటెంట్ కమ్ అకౌంట్స్ మేనేజర్ కావలెను. బీకాం, 5 సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం (GST రిటన్స్ తెలిసిన వారికి ప్రాధాన్యత) రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.
■Wanted Fair & Good-Looking Female Tele Callers, Front Office Executives. No Of Vacancies 5, Salary 12k to 15k. Ph. 9989372111
■Experienced Teachers for All Subjects III - X & Nur- II Mother Teachers. Sri Vidhya High School, NGGO's Colony, GNT. 9701022900
■SWIGGY (స్విగ్గీ)లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. పార్ట్‌టైమ్/ఫుల్‌టైమ్ కలదు. [illegible] 8328232583
■సైబల్ డెంటల్ క్లినిక్ నందు పని చేయుటకు EHS నందు అనుభవం కలిగిన [illegible] కావలెను. [illegible] గుంటూరు. ✆ 9966893887
■వాణిజ్య [illegible] స్కైల్ గ్రూప్ ఆఫ్ డెంటల్ హాస్పిటల్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 9966893887
■Future Focus Jr College Nallapadu-Guntur Wanted Warden (Male):02, Junior Lecturers(Male) Maths:01, Physics:01, Chemistry:01, Salary: Negotiable, Qualification: Any Degree for Details: 9949677159, 8247472157

■రిసెప్షనిస్ట్, మేనేజర్, డ్యూటీ డాక్టర్స్ కావలెను. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459
■తెనాలిలో JMJకాలేజీఎదుట ఫ్యామిలీస్ కొరకు A.C.మిని ఫంక్షన్ హాలు కలదు. ప్రేమ్యాల్ బేబీ బర్త్‌ఫంక్షన్లు జరుగుతున్నవి.A.C. Old Age Home Careనెలకు10000 6303963067, 7382961407
■GNTబ్రాడీపేట + కాకానిరోడ్‌లో వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ 50 కావలెను కన్వర్షేషన్, నో టార్గెట్స్ T:9AM-6PM, P/T, F/T మంచిజీతం, స్పాట్‌జాయినింగ్ 9985992028, 9985754652
■గుంటూరు పట్టణంలో ప్రముఖ కంపెనీలో పర్మినెంట్ జాబ్స్‌కలవు M/F. A: 30స/ఆపైన ఇన్సూరెన్స్ రంగంలో అనుభవంగల వారికి మాత్రమే. Q:డిగ్రీ/ఆపైన మంచి జీతం కలదు. సంల 7396870202
■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90698 33520.
■ఉద్యోగాలు: కంపెనీలో జాబ్ చేయుటకు 10th-డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న స్త్రీ/పురుషులకు శిక్షణలో 9000/- to 12000/- తర్వాత 30,000/- పేజీలు లేవు. ఉచిత వసతి. వ: 28సం.లోపు. సంప్ర VJA సెల్: 9342294932.
■విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్స్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ. 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90900 44646.
■వృద్ధులను, బెడ్ పేషెంట్స్‌ను వారి ఇంటివద్దే ఉంటూ వారి అన్నిపనులను చూసుకొనుటకు ఆయాలు, బెడ్ టేకర్స్, నర్సులు M/F కావలెను. జీతం :15-25K, VJA ✆ 94942 25282, 72070 72559
■నరసరావుపేట దగ్గర యలమంద ఊర్లో ప్రముఖ కంపెనీలో పని చేయుటకు సెం॥గార్డ్స్ కావలెను. డ్యూటీ 12గం॥జీ. 10,500/- ఇన్సెంటివ్స్ ESI, PF వసతి సౌకర్యం కలదు. ✆ 73866 88787
■To Teach (VI-X) Classes Telugu, Principal, Maths (IIT Foundation Inter Syllabus) Location: Nagarkurnool (TS) Ph: 9440205771, 9490696317.
■Wanted Lab Technician for Aditya Polyclinic, opposite Nagarjuna University main gate, Contact 9394101911, 9346119595
■స్టార్ హోటల్స్ HYDలో [illegible] జీతం: 18,000/- [illegible] 8081 82391, 8639 25823

గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్స్ ప్రకటనలు [illegible]